*ఇనోనీ

శ్రీ. శ్రీనివాసరావుగారు (కవితాసమితి)

ఉన్నతములు పర్వత పంక్తులున్న వి-రమ
ణీయములు లోయలున్న వనేకములు-మ
నోజ్ఞములు వానిలోన మనోజ్ఞమును మ
నోహర మ్మొక లోయ;దినోదయమున
అచట పొగమంచు లెగసి తా రాడుకొనుచు
ఇనమయూఖకాస్పర్శ నశించియును న
శింపకయపూర్వమున చెట్టు చెట్టు నంటి
ఈదుకొనిపోవు నటులు కాన్పించు-ఇరుకె
లంకులను రమ్యముగ శాద్వలములు వెలసి
పచ్చగా హెచ్చుగా కనుపండువై, అ
నేకములు పూలు తొడిగి, ఘృణీమనోజ్ఞ
మై వికాసిల్లు-దూరాన అచటనెచటొ
గిరిఝరిణి యొండు వడివడి సురిగి సురిగి
వాగులుగ తోగులుగ చిలుపలుగ ఏక
ధారగా శైలసంఘాల దారు లంటి
ఒరసి దొరలించి ప్రవహించి హోరుహోరు
మని జలార్ణవగర్భపాతార్థమై వి
ఘాతమై విలోలము విపరీత మగుచు
అల్లకల్లోలముగ సాగు-అచటనెచట
అధికమధురిమ రామణీయకత కలసి
నవ్వుకొనుచుండు-సృష్టిసౌందర్య మచట
ఆకృతిం దాల్చిన ట్లుండు!

అచటికొక్క-

ఆకు కదలని మట్టమధ్యాహ్న వేళ
ఒక మహాదుఃఖదూషిత-ఒకవయస్య
దారుణవియోగవేదనాదళితహృదయ-
ఒకపరిశ్రాంత కాంత నిట్టూర్చికొనుచు
ఎన్నటికి కానరాక నశించిన ఒక
వస్తువున కట్లు వెదకుచువచ్చె! ఆమె
చెక్కుటద్దాల యరుణిమ చెరిగిపోయె-
ఆమె విడివాటుపడిన నీలాలకములు
గాలితాకున మొగముపై కదలియాడె!
అచట ఒకరాతిమీదుగా అల్లుకొనిన
తీవ చేరువ చేరి అతిప్రశాంత
సమయనిశ్శబ్దమున కరుణముగ స్వీయ
శోకగీతి 'ఇనోనీ' నదీకుమారి
పాడెనిట్లు దశాంతదీప్తప్రదోష
శోణరోచిర్వికాస మేచుకొనువరకు!

"ఈమహాదుఃఖగాథ-నా యీ అగాధ
వేదనారోదనధ్వని వినెడి దెవరు?
నాకుగా జాలిగా నామనఃప్రగాఢ
విలయవహ్ని శమింప చింతిలెడి దెవరు?
ఓశిలామాత! ఓ అనేకోరుసాను
నిస్స్రవన్నిర్ఝరిణీరమణీయమూర్తి!
ఓమనఃప్రియ! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుచున్నె-
శాంతమాధ్యాహ్నసమయనిశ్శబ్ద మిపుడు
కొండకోనల నెల్లెడ నిండిపోయె!
ఆకుజొంపాలలో కీటకాళి యడగె!
అదిగొ తన నీడలో తాన యడగి నీడ
వలెనె ఊసరవెల్లి నిశ్చలత కాంచె!
కలువ పూసెజ్జ చంచరీకమ్ము చేరె!
నేన మిగిలితి! నాకనుల్నిండ బాష్ప
కణములే హృది ప్రేమమే కలవు నాకు!
ఇది భరింపగలేక నాఎడద పగులు
నేమొ! విసువయ్యె జీవితమే అదేమొ!

"ఈమహాదుఃఖగాథ-నా యీ అగాధ
వేదనారోదనధ్వని వినుము వినుము
ఓశిలామాత! ఓ అనేకోరుసాను
నిస్స్రవన్నిర్ఝరిణీరమణీయమూర్తి!

* Tennyson's "ŒNONE".

ఓమనఃప్రియ! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
వినుము భూదేవి! గిరులార వినుడు వినుడు!
త్రాచుపాములు నెంపులు దరులు వినుడు!
ఒక నగనాథు ననుగు పుత్రికను నేను-
ఈ విధముగ నావేదనాజీవితమ్ము
పాటగాపాడి పాటలోపలనె కొంత
శాంతితో శాంతిలో నాహృదంతరమున
వేడివెతల నోకించుక విస్మరింతు!

"నాకుగా జాలిగా నామహాకఠోర
హృదయబాధ శమింప చింతిలుము వినుము
ఓశిలామాత! ఓ అనేకోరుసాను
నిస్సీవఝ్ఝరిణీరమణీయమూర్తి!
ఓమనఃప్రియ! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
ఆయుషఃకాలరామణీయకనిధాన
మసృణరోచిస్సనంతులు మలయువేళ
మంచుటెరలు దూరగిరుల మాటుపరచె-
అపుడు నాదరి నామనోహరుడు చేరె!
నామనోమోహనుండు-ఘృణావిహీను
డతనికే నన్ను ధారపోసితిని నేనె!

"ఓశిలామాత! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
ఎచటనో పల్కె నను ప్రవాహిల్లు ఝరులు!
ఎచటనో దూరమున ఉషఃప్రచురకచులు
తుహినననబిందుపటలమ్ము తుడిచివైచె!
నాకనులు నేల నప్రయత్నాన వ్రాలె
ఆ మధురమూర్తి నను జేరి నరుగుదేర!
చిరుతపులితోలు తద్భుజశ్రీల చేరి
వ్రేలియుండెను-తత్కోమలాలకములు
రేణత లంటెను దేవతాకాంతికురిసి-
అతని మృదుగండఫలకమోహాసరో లెగసి
వాయువీచీప్రసారసౌభాగ్యవశతి
ఫేనమాల లుప్పొంగిన విధముచూపె!
నను సమీపించు హృదయమోహనునికొరకు
నాఎడద కోరె కౌగిలింతలసుఖమ్ము!

"ఓమనఃప్రియ! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
అతడు చిరునవ్వి తన పయస్సితమనోజ్ఞ
మగు కరాంభోరుహము విప్పి అందు చూపె
స్వచ్ఛసౌవర్ణవర్ణభాస్వత్ఫలమ్ము!
తత్సుధామాధురులు దిగంతాలు నిండె!
దానిగని వాని మృదువచస్తరళలహరి
ఈదిశి మనస్సుతో-ఆత డిట్టు లనియె!
నాప్రణయినీ! ఇనోనీ! సుధాప్రసన్న
మూర్తి! నాఆత్మరాజ్ఞి! సమ్ముగ్ధనేత్ర!
ఈఫలము నీని గనుగొను మిచట ఇదిగో
"అఖిలజగదేకసుందరి" కనుచు కలదు!
నీ గమనలక్ష్మితో, భూవిసిలరేఖ
కొసుసమతోడ అప్సరఃకన్యలైన
ఎవరు సరిసరు! ఇది నిర్ణయించి రేము
దవి సుపర్వులు మోదముద్రితులు సికు!'

"ఓశిలామాత! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
తన ప్రవాళాధరమున ముగ్ధమోద
భరముతో నావెదను లంటి మరల నతడు
కురియదొడగెను మధురవాక్సుధల నిట్లు-
'కనుగొనుము నీని నీఫలమ్మును! వివాద
కారణమ్మిది-నాకలోకమునయందు
దేవతామధ్యమున నీనికై వివాద
పడిరి సౌపర్వరాజ్ఞులు! వారియందు
ఎవరి కిది తగు నని నిర్ణయించుకొరకు
నన్ను నియమించి రైకకంఠ్యముగ సురలు!
ఆజగన్మోహనీత్రయ మాగమించు
నపుడు నీవు సమీపగుహాంతరమున
దాగికొని నీప్రియుని దేవతాస్వరూప
విధివినిర్ణేత నరసి గర్వించుకొనుము!'

"ఈ మహాదుఃఖగాధ! నా యీఅగాధ
వేదనారోదన ధ్వని వినుము జనని!
అదియు మధ్యాహ్నవేళ! విహాయసమున
స్రోవతప్పెను తెలిమబ్బుతునుక యొకటి!

అంతహారిదంత సంక్రాంత కాంతిసంత
తిప్రవాహాలలో సృష్టి తేలిపోవ-
తమపదన్యాసమున ధరాస్థలమునందు
వేనవేలు నూతనపుష్ప వితతి విరియ-
ఒకసుగంధానిలము రేగి సకలలోక
సముదయామోద సమ్మూర్ఛనము ఘటింప-
వనలతాతోరణ ద్వారిభాగ్యలక్ష్మి
స్వాగతమొసంగు ప్రకృతి దీక్షను వెలార్ప-
వెలిగి రచ్చట దివిజరాజ్ఞులు ప్రసన్న
నగ్న దేహ ప్రదీప్త సౌందర్యవతులు!

"ఓ శిలామాత! వినుము మృత్యూగ్ర వదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
ప్రాంతపాదపశాఖాగ్ర భాగమందు
వనమయూర కలాప వైభవము వెలుగ
దూరమున మింట జలదమ్ము తొంగిచూచి
మృదుపరీమళ హిమకాంబువృష్టి కురిసె!
ఆమె హేరా! సమస్తలోకాధిపత్ని!
స్వర్గసింహాసనప్రదేశమ్ము డిగ్గి
అవతరించెడు వేళ సోత్సవవిజృంభ
మాణమాణిక్యకాంతుల మాలికలకు
నాకవాసుల నీరాజనములు రేగు!
ఆమె యనె నిట్లు తొలుత నాప్రాణపతికి!
'నిఖిలభూస్థలి నీపాదనికటమందు
నిలిచి నీకడకంటిసన్నల చలించి
నీనిరంకుశ పాలనానియతి కోర్చి
గౌరవము ప్రమభావమ్ము కలితభక్తి
నాకరుణ కారణమ్ముగనీకు చూపు.'

"ఓ శిలామాత! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
మరియు ఆదేవతారాజ్ఞి మరల మరల
ప్రాభవమ్మును గూర్చియే పలుకదొడగె!
'అఖిలకార్యాచరణమున కనిసమస్త
జగతి దీనినె వాంఛించు; సర్వకాల
సముచిత ప్రాభవమ్ము విచక్షణతయు
నేనొసంగెద నివియు ఎంతేని నీకు!
నావరమ్మిది-దివిజరాజ్ఞీవరమ్ము!

ఈగిరిప్రాంతమున సంచరింతువైన
రాట్కుమారుడవే యథార్థముగ నీవు!
రాజవే యౌదు నాఅనుగ్రహావశాన!
దేవతాంశలు నిన్నింక నావహించు!

"ఓశిలామాత! వినుము మృత్యూగ్ర వదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
ఆమె ఆగెను! నామనోహరుడు వినుచు
ప్రాభవాప్తిని వాంఛించి స్వర్ణఫల మొ
సంగివేయగ చేసాపు సమయమందె
అదె 'అథీనా' సమస్త విద్యాధి నాథ
నిర్ణయవిధాన మంతియు నిలిచి వినుచు
లోచనాంత నటత్ శోణరోచు లెగయు
పలికెనిట్లు గభీర వాక్స్ఫోటనమున:
'ఆత్మభక్తి, ఆత్మజ్ఞాన, మాత్మనిగ్ర
హమ్ము నివి మూడె నిరవద్యమైన ప్రాభ
వమ్ము జీవికికూర్చును! ప్రభుతా యదియు
కోరక అవాంఛితముగ చేకూరుగాన
నియమబద్ధ జీవితమెపో నిర్మలమ్ము!
నియమజీవికి భయము సంధిల్ల దెపుడు!
ఋజుపథమ్మెల్ల వేళల ఋజుపథమ్మ
యగుట ఋజువర్తి తన భవిష్యత్ఫలమ్ము
నరసికొన దిద్దియే జ్ఞానమనుట తగును!'

"ఓశిలామాత! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
ఆమె యనె నిట్లు మరల నీకై విశేష
బహుమతులచూపి ఆశగొల్పెను! బహూకృ
తుల నొసంగుటయన లంచములె నిజమ్ము;
దాన నామూర్తి మారదు! కాన నీకు
నాయథార్థ స్వరూపనిర్ణయమె తగును!
అదియు నిట్లయ్యు లాభమేదైన నీకు
కావలయునేని నాఅనుగ్రహమె కలదు!
నామహాశక్తి నీరక్తనాళపూర్ణ
మగుచు నీనాడులంజొచ్చి అమరతేజ
మున భయంకర జీవితమును తరించు
వేళ నియమద్రఢిమ నిచ్చు! స్వేచ్ఛ నిచ్చు!!'

అని వచింపగ నామనోహరుడు కొంత
తడవు యోచించె! నే ప్రమోదమ్ముతోడ
ఆమెకే దాని నిమ్మని అరచినాను
కాని అది వానిచెవిచేరనైన లేదు!

"ఈమహాదుఃఖగాథ! నాయీ అగాధ
వేదనారోదన ధ్వని వినెడి దెవరు?
నాకుగా జాలిగా నామనఃప్రగాఢ
విలయవహ్ని శమింప చింతిలెడి దెవరు?
"ఓ శిలామాత! ఓ అనేకోరుసాను
నిస్ర్పివఝ్ఝరిణీ రమణీయమూర్తి!
ఓమనఃప్రియ! వినుము మృత్యూగ్ర వదన
గర్భమున నాశరీరము కలియుమున్నె-
ఆర్ద్ర డిండీరఘూర నవ్యప్రకాశ
తలవిధాన తనూరుచు ల్మలసి కొనగ-
విరిసి వెలిగిన వేనవేల్విరుల సరుల
నడుమ మృదుపాదకాంతులు కడలుకొనగ-
అచటి కరుదేరె ప్రేమరాజ్యైకరాజ్ఞి!
దివ్యమోహన దరహాస దీప్తనేత్ర!

"నాకుగా జాలిగా నామహాకఠోర
హృదయబాధ శమింప చింతిలుము వినుము!
ఓ మనఃప్రియమాత! మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
ఆమె నవ్విన చిరనవ్యోటలలలోన
తనభవిష్య ద్విజయరేఖ తాండవింప
నాప్రియునిచెంత చేరి సన్ననిమనోజ్ఞ
కంఠమున ఈసమస్తలోకమున యందు
అమితలావణ్యవతిని ప్రేయసిగనీకు
నేనొసంగెద! ఇదియె వాగ్దానమనియె!'
అని హసించినదామె! భయమ్ముచేత
మూసికొంటిని నానేత్రములను నేన!
కనులువిచ్చి చూచిన యంత కరము చాచి
ప్రియుడు కననయ్యె! క్రోధవిస్ఫిత నేత్ర
రక్తరోచులతో నాకరాజ్ఞి కదలి
నీరదప్రతినీరలో నిలిచిపోయె!
నేనె మిగిలితి!—నాడుగా నేటివరకు
నేనొకర్తు వియోగతమోనిలీన
జీవిత విషాదహతుల శుష్కించిపోయి,
నేనొకర్తువియోగ దవానలమున
హృదయమెరియగ ఇట్లె నశించిపోదు.

"ఓశిలామాత! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె-
అమితలావణ్యవతిని ప్రేయసిగ నతడు
వలచునా! నేను లావణ్యవతిని కాన!
అతడే ఇట్లు పలుమారు లనుట లేద!
నాసుహాస ప్రభామనోజ్ఞతలయందు
వనచరమ్ములు ముగ్ధ విభ్రాంతి కాంచి
ఓసరిల్లుట తెలియదు! హాసఖా-క
ఠోరహృదయుడ! నాప్రేమపారవశ్య
భరమున త్వదీయగాత్ర మీపల్లవమృదు
కరయుగమ్మున పెనగొన్న తరుణమందు
నీవుకురిసిన సుచిరశ్రావణాబ్ద
వర్షధారానికాశ చుంబనసహస్ర
మధురిమములింతలోన నేమరచినావె!

" ఓశిలామాత! వినుము మృత్యూగ్రవదన
గర్భమున నాశరీరమ్ము కలియుమున్నె
ఎరుగడే నామనోహరు డీపవిత్ర
హరిత శాద్వల భూభాగమందు నిచట
ఈశిలావేది గూర్చుండి ఎన్నిమార్లు
ప్రణయభాషణ నెన్నెన్ని పలికినాడొ?
ఎరుగడే నాకరమ్మంటి ఎన్నిమార్లు
శీతహర్షాశ్రు సిక్తమ్ము చేసినాడొ?
ఈమదీయోష్ణ బాష్పమ్ము లివియునాటి
మోదవాఃపూరములు ఎంత భేదమకట!
ఓధరాదేవి! నామనః ఖేద భార
సహనమున నెంతగా నీకు బరువొ నేను!
మృత్యుదేవీ! సహస్ర జిహ్వాకలతోడ
జీవితవికాసముల గ్రసించెదవు నీవె!
ఈవియోగవిషాదభారావిలమగు
నామనః పీఠిపై నిల్చి నాట్యమాడి
ఓమృతీ! ఓమృతీ! నీవె ఈమదీయ
జీవదీపిక నార్పివేసెదవు రమ్ము!"